మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.in

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 73 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | గురువారం 13 మార్చి 2025 | వెల : 2-00



## నా మనసు విరిగిపోయింది


- కోటరీ వల్లే జగన్‌కు దూరం
- వైసీపీలో అవమానాలు, ఇబ్బందులు
- ఆయన మనసులో నాకు స్థానం లేదు
- అదే మాట జగన్‌కు చెప్పి బయటకొచ్చా
- మాజీ ఎంపీ విజయసాయి వ్యాఖ్యలు

**స్వర్ణసాగరం విజయవాడ,**

వైసీపీ అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీ వల్లే ఆ పార్టీని వదిలి బయటకు వచ్చానని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. వైసీపీలోని ద్వితీయశ్రేణి నాయకులు తనకు, అధినేత జగన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు సృష్టించారని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. జగన్ మనస్సు విరిచి ఆయననుంచి తనను దూరం చేయడంలో వారు విజయం సాధించారన్నారు. కాకినాడ సీపోర్టు వ్యవహారంలో బుధవారం సీఐడీ విచారణ అనంతరం మీడియాతో విజయసాయి మాట్లాడారు. మూడున్నరేళ్లలో అవమానాలు ఎదుర్కొని తాను దిగిన ప్రతి మెట్టులో ను చాలామంది పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి బయటకు రావడం వల్ల తాను ఏవిధంగాను నష్టపోలేదన్నారు. ఆ పార్టీలో ఉన్నంత కాలం చిత్తశుద్ధితో పనిచేశానని, అక్కడినుంచి బయటకు – మిగతా2లో

# డ్వాక్రాలకు 65వేల కోట్ల రుణాలు

- ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలు
- నియోజకవర్గానికి వెయ్యిమంది చొప్పున...
- వారి జోలికి వస్తే ఎక్కడున్నా పట్టుకొస్తాం
- మహిళల అమరావతి పోరు చరిత్రాత్మకం
- అసెంబ్లీలో చంద్రబాబు వ్యాఖ్యలు
- మహిళా సాధికారతపై మాట్లాడిన సీఎం
- తల్లి, చెల్లిపై కోర్టుకెళ్లినవారు మహిళలను గౌరవిస్తారా?
- జగన్ చర్య మహిళలపై వేధింపే: బాబు



"రాష్ట్రంలో మహిళలకు తొలిసారి ఆస్తి హక్కు కల్పించింది టీడీపీ. కానీ, జగన్ తన చెల్లెలి ఆస్తి కోసం కోర్టుకు వెళ్లారు. ఇలాంటి అంశాలను ఎవరూ ఉపేక్షించకూడదు. తల్లికి, చెల్లికి న్యాయం చేయనివారు సమాజానికి ఏం చేస్తారు?. ఇది మహిళా సాధికారత అనిపించుకోదు. జగన్ చర్యను మహిళలను వేధించడంగానే చూడాలి."

- సీఎం చంద్రబాబు


**స్వర్ణసాగరం అమరావతి.**

రానున్న ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా, ఎస్‌హెచ్‌జీలకు రూ.65వేల కోట్ల రుణాలు ఇప్పించడం ద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఇందుకోసం ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని, నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అయితే ఈ విషయంలో రాజకీయాలు చేయొద్దని స్పష్టంచేశారు. దీనిని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తామని, భవిష్యత్తులో మహోద్యమంగా మారి మహిళా పారిశ్రామికవేత్తలు పెరుగుతారని అన్నారు..

- మిగతా 2లో

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు

- అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్
- భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి



## జగన్ సర్కారు ఫీజు బకాయిలు రూ.4,271 కోట్లు

### దశలవారీగా వాటిని చెల్లిస్తున్నాం : లోకేశ్

### విద్యా రంగంలో సంస్కరణలపై మండలిలో చర్చ

**స్వర్ణసాగరం అమరావతి**

గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి పోతే.. తమ ప్రభుత్వం వాటిని చెల్లిస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. దశలవారీగా బకాయిలు చెల్లిస్తున్నామని, ఇది నిరంతరం సాగే ప్రక్రియ అని పేర్కొన్నారు. కొత్త రీయింబర్స్‌మెంట్ విధానంలో ఏప్రిల్ 24 తర్వాత నేరుగా కాలేజీల అకౌంట్లలోనే మిగిలిన నిధులు జమ చేస్తామని తెలిపారు.కొన్ని కాలేజీల యాజమాన్యాలు కావాలనే విద్యార్థుల – మిగతా2లో

# కాకినాడ సీ పోర్టు 'డీల్'లో సూత్రధారి విక్రాంత్‌రెడ్డే

**స్వర్ణసాగరం విజయవాడ**

కాకినాడ సీ పోర్టు ప్రైవేటు లిమిటెడ్ 'వ్యవహారం'లో వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డే సూత్రధారని మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. కేవీ రావు, అరబిందో కంపెనీ శరత్‌చంద్రారెడ్డి షేర్ల 'డీల్'లో విక్రాంత్‌రెడ్డి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించారన్నారు. బుధవారం విజయవాడ కానూరులోని ప్రాంతీయ సీఐడీ కార్యాలయంలో అధికారులు ఆయనను విచారించారు. సుమారు మూడు గంటల పాటు విచారణ సాగింది. అనంతరం బయటకు వచ్చిన విజయసాయి మీడియాతో మాట్లాడారు. సీ పోర్టు వాటాలు లాక్కోవడంలో ఆది నుంచి చివరి వరకు తన ప్రమేయం లేదని స్పష్టంగా చెబుతున్నానన్నారు. కేవీ రావు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సీఐడీ అధికారులు విచారించారని తెలిపారు. "కేవీ రావు తెలుసా? అని అధికారులు ప్రశ్నించారు. ఆయనతో ముఖ పరిచయం ఉంది తప్ప, ఎలాంటి సామాజిక, రాజకీయ, ఆర్థిక సంబంధాలు లేవని అధికారులకు స్పష్టం చేశాను. అరబిందో కంపెనీ నుంచి సుమారుగా రూ.500 కోట్ల బదిలీ జరిగిన విషయంపై ప్రశ్నించారు. దాని గురించి ఎవరూ నాకు చెప్పలేదని, తెలియదని సమాధానం ఇచ్చాను. నా కుమార్తెను అరబిందోకు చెందిన కుటుంబంలో ఇచ్చానని, ఆ కంపెనీకి సంబంధించిన ఆర్థిక, వ్యాపార వ్యవహారాల్లో నేను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని తెలిపాను. విక్రాంత్‌రెడ్డి తెలుసా అని అధికారులు అడిగారు. వైవీ సుబ్బారెడ్డి కుమారుడిగా నాకు తెలుసునని చెప్పాను. సీ పోర్టు వ్యవహారాల్లో జరిగిన లావాదేవీలు నేను, విక్రాంత్‌రెడ్డి కలిసి చేశామా? అని అధికారులు ప్రశ్నించారు. ఈ విషయంలో నా ప్రమేయం ఏమాత్రం లేదని చెప్పాను. ఆరోపణలు వచ్చిన కేసులో నా పేరు ఎందుకు చేర్చారని కొంతమంది కామన్ స్నేహితుల ద్వారా అడిగించాను. ఒక అధికారి ఆదేశాలతో నా పేరు చేర్చానని కేవీ రావు కామన్ స్నేహితుడికి చెప్పారు. వైవీ



సుబ్బారెడ్డి, కేవీ రావు అత్యంత ఆప్త మిత్రులని సీఐడీకి వివరించాను. విక్రాంత్‌రెడ్డిని కేవీ రావుకు నేను పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సుబ్బారెడ్డి ఎప్పుడు కాలిఫోర్నియాకు వెళ్లినా కేవీ రావుకు చెందిన రాజభవనంలో నివసిస్తారు. సీ పోర్టు వ్యవహారాన్ని ఆది నుంచి అంతిమం వరకు విక్రాంత్‌రెడ్డి నడిపించారని కేవీ రావు కామన్ స్నేహితులకు చెప్పారు. ఇదే విషయాన్ని సీఐడీకి వివరించాను" అని వెల్లడించారు.

- మిగతా2లో



## ముగ్గురు ఐపీఎసల సస్పెన్షన్ 6 నెలలు పొడిగింపు

**స్వర్ణసాగరం అమరావతి**

సినీనటి కాదంబరి జెత్వానీని అక్రమంగా బంధించి, తప్పుడు కేసుతో వేధించిన వ్యవహారంలో నిఘా విభాగం మాజీ అధిపతి పీఎసఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ పోలీస్ కమిషనర్ కాంతిరాణా తాతా, మాజీ డీసీపీ విశాల్ గున్నీ సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. గత వైసీపీ ప్రభుత్వంలో జెత్వానీపై ఇబ్రహీంపట్నంలో తప్పుడు కేసు పెట్టించారు. ఎఫ్ఐఆర్ రిజిస్టర్ కాకముందే విమానంలో ముంబై వెళ్లిన విశాల్ గున్నీ బృందం ఆమెను బలవంతంగా విజయవాడకు తీసుకొచ్చారు. వైసీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్‌కు చెందిన భూమిని ఫోర్జరీ పత్రాలతో విక్రయించేందుకు ప్రయత్నించారంటూ ఆమెపై తప్పుడు కేసు నమోదు చేసి వేధింపులకు గురిచేశారు.

# వి..జయకేతనం!

- పిఠాపురం వేదికగా రేపే జనసేన 12వ రాష్ట్ర ఆవిర్భావ పండగ
- రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది వస్తారని అంచనా
- పిఠాపురంలో పవన్ అఖండ విజయం నేపథ్యంలో ఇక్కడే సభకు మొగ్గు
- సభకు జయకేతనంగా నామకరణం.. ద్వారాలకు మన ప్రాంతీయుల పేర్లే
- సభలో మహిళలు, మత్స్యకారులు, యువత, రైతు ప్రతినిధుల ప్రసంగాలు
- అటు ఉమ్మడి జిల్లా కేంద్రంగా అయిదేళ్లలో ఉవ్వెత్తున జనసేన పోరాటాలు
- అప్పటి అధికార వైసీపీపై ఇక్కడ నుంచే స్వయంగా పవన్ దండయాత్ర
- రైతు సౌభాగ్య దీక్ష నుంచి వారిని ఆదుకోవడం వరకు ఎన్నో మైలురాళ్లు
- అటు ఎన్నికల్లో సునామీ తీర్పుతో జనసేన వెంట నడిచిన గోదావరి జనం
- వైసీపీకి ఒక్క సీటూ రానివ్వనన్న పవన్ శపథాన్ని నిజం చేసిన గోదారోళ్లు
- జనసేన రాజకీయ చరిత్రలో ఉమ్మడి జిల్లాకు ఎప్పుడూ ప్రత్యేక స్థానమే



# డ్వాక్రాలకు 65వేల కోట్ల రుణాలు

-మొదటిపేజీ తరువాయి

మహిళా సాధికారతపై బుధవారం అసెంబ్లీలో చేపట్టిన స్వల్పకాలిక చర్చలో సీఎం ప్రసంగించారు. "టీడీపీని ఎన్టీఆర్ స్థాపించినప్పుడే మహిళల సాధికారత కార్యక్రమాలు మొదలయ్యాయి. 1983లో మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటుచేశారు. నేను 1995లో విద్య, ఉపాధిలో 33శాతం రిజర్వేషన్ తీసుకొచ్చాను. అప్పట్లో దీనిని కొందరు వ్యతిరేకించారు. ఇంతకాలం వెనుకున్నవారు ముందుకొస్తే తప్పులేదని చెప్పాను. అందుకే ప్రతిభాభారతిని సభాపతిని చేశాం. దాని ఫలితంగానే ఇప్పుడు సభలో 21 మంది మహిళలు ఉన్నారు. వచ్చే ఎన్నికలనాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగితే వారి సంఖ్య 70 నుంచి 75కు చేరుతుంది. ఆడబిడ్డల జోలికొస్తే ప్రపంచంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి శిక్షిస్తాం." అని హెచ్చరించారు. అసెంబ్లీలో అరకు కాఫీ: "పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుచేయాలని సభాపతిని కేంద్రమంత్రి రామ్మోహన్ కోరారు. అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది" అని సీఎం కోరారు. సోమవారంనాటికి ఏర్పాటుచేస్తామని ఉపసభాపతి తెలిపారు.

**కొడితే తిరిగి కొట్టాలి : మహిళా ఎమ్మెల్యేలు**

"ఎవరైనా దాడులు చేస్తే నాన్న వస్తాడు...అన్న వస్తాడు....అని మహిళలు ఎదురుచూడవద్దు. మనల్ని మనమే కాపాడుకోవాలి" అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. వాళ్లు రెండు దెబ్బలు కొడితే, తిరిగి ఒక్క దెబ్బయినా కొట్టాలన్నారు. వైసీపీ



ప్రభుత్వం పెళ్లి కానుక పథకాన్ని రద్దుచేసి మహిళలకు అన్యాయం చేసిందని గౌతు శిరీష అన్నారు. సభలో పవిత్ర స్త్రీని అవమానించారని, అందుకే వైసీపీకి ఈ గతి పట్టిందని తంగిరాల సౌమ్య అన్నారు.

# కాకినాడ సీ పోర్టు 'డీల్'లో సూత్రధారి విక్రాంత్‌రెడ్డే

-మొదటిపేజీ తరువాయి

**ఆ విషయం ధనుంజయరెడ్డి చెప్పారు**

"ఆడిట్ నివేదికలకు సంబంధించి శ్రీధర్ అండ్ సంతానం కంపెనీ నా పేరు చెబుతోందని సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నా పేరు చెప్పిన శ్రీధర్ అండ్ సంతానం కంపెనీ వేంకటేశ్వరస్వామి సాక్షిగా చెప్పాలని జవాబు ఇచ్చాను. వాళ్లు ఎవరో నాకు తెలియదని చెప్పాను. మనోహర్ చౌదరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టడ్ అకౌంటెంట్స్‌కు అధ్యక్షుడన్న విషయం తెలుసునని సమాధానం చెప్పాను. ముంబైకి చెందిన కంపెనీ ఏమాత్రం తెలియదని వివరించాను. ఆడిట్ కోసం శ్రీధర్ అండ్ సంతానం ఆడిట్ కంపెనీని ధనుంజయరెడ్డి ద్వారా నేనే సిఫార్సు చేయించానని అధికారులు అడిగారు. శ్రీధర్ అండ్ సంతానం కంపెనీని అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్న కరికాల వలవన్ తీసుకొచ్చారని ధనుంజయరెడ్డి చెప్పారని అధికారులకు తెలియజేశాను. ఇందులో ధనుంజయరెడ్డికి సంబంధం లేదు. కరికాల వలవన్ తమిళుడు కాబట్టి, తమిళనాడుకు చెందిన కంపెనీని ఆయన అపాయింట్ చేశారని తెలిసింది. ఇదే విషయాన్ని అధికారులకు చెప్పాను. ఉత్తరాంధ్రలో లేటరైట్ గనుల్లో వేల కోట్ల రూపాయలను విక్రాంత్‌రెడ్డితో కలిసి ఆర్జించానని అధికారులు అడిగారు. విక్రాంత్‌రెడ్డి కోట్లాది రూపాయలు ఆర్జించారో లేదో నాకు తెలియదని, నేను ఉత్తరాంధ్రలో ప్రజాదర్బార్ నిర్వహించినప్పుడు విక్రాంత్‌రెడ్డికి చెందిన మైనింగ్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పించాలని కొందరు వినతి పత్రాలు ఇచ్చారన్న విషయాన్ని అధికారులకు వివరించాను" అని విజయసాయి తెలిపారు.

**జగన్ పాత్ర గురించి ప్రశ్నించారు**

ఈడీ పది కేసులతో పాటు సీబీఐ 11 కేసుల్లో అప్పటి జేడీ లక్ష్మీనారాయణ తనను ఏ2గా పెట్టారు కాబట్టి కాకినాడ సీ పోర్టు కేసులోను ఏ2గా చేర్చారని విజయసాయి అన్నారు. తనకు ఏ2ను స్థిరం చేశారని వ్యాఖ్యానించారు. ఎక్కడ ఏ కేసు నమోదు చేసినా తనను ఏ2గా చేశారన్నారు. కాకినాడ సీ పోర్టు కేసు నమోదు చేసే సమయానికి తాను ఇంకా ఎంపీ పదవికి, పార్టీకి రాజీనామా చేయలేదని తెలిపారు. పార్లమెం టు వెలుపల మీడియాతో ఈ కేసుపై మాట్లాడానన్నారు. అప్పటికి తనకు పూర్తి వివరాలు తెలియవన్నారు. ఇప్పుడు ఈ కేసుపై ఎవరెవరు ఏం చేశారు? ఎలా చేశారన్న దానిపై పూర్తి అవగాహన వచ్చిందన్నారు. కాకినాడ సీ పోర్టు వ్యవహారంలో జగన్ లబ్ధిదారుడని, ఆయనను పక్కకు తప్పించడానికి తాను, విక్రాంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నామని సీఐడీ అధికారులు ప్రశ్నించారని తెలిపారు. ఆ విషయాలు ఏవీ తనకు తెలియ వని చెప్పానన్నారు. ఈ కేసులో ఉన్న శరత్‌చంద్రారెడ్డి తన అల్లుడికి సోదరుడు కాబట్టి తాను చెప్పిన విషయాన్ని నమ్మక పోవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశానన్నారు. తన అల్లుడికి సంబంధించిన వ్యాపార వ్యవహారాల్లో తాను ఏనాడూ జోక్యం చేసుకోలేదని చెప్పారు. తనకు కుటుంబ సంబంధాలు ముఖ్య మని, వ్యాపార సంబంధాలు ముఖ్యం కాదని వ్యాఖ్యానించారు. ఆ కంపెనీలో ఒక్క ఉద్యోగమూ తాను అడగలేదన్నారు. జగన్ కు ఈ డీల్‌లో సంబంధం ఉందా అని అ?ధికారులు అడగ్గా, ఆయనకు



సంబంధం లేదని చెప్పానని వివరించారు.

**మద్యం స్కామ్ సూత్రధారి కసిరెడ్డే...**

వైసీపీ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేసిన కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మద్యం కుంభకోణం సూత్రధారి అని విజయసాయిరెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని ఇంతకుముందు చెప్పానని, భవిష్యత్తులో మరిన్ని వివరాలు చెప్పాల్సివచ్చినా చెబుతానని అన్నారు. "భయం అనేది నా రక్తంలో లేదు. జగన్ మీద ఇంతకుముందు భక్తి, ప్రేమ ఉండేవి. ప్రస్తుతం అవి దేవుడి మీద మాత్రమే ఉన్నాయి. జగన్ చాలా పదవులు ఇచ్చారు. కానీ, అక్కడ పొందిన అవమానాలు, ఇబ్బందులతో మనసు విరిగిపోయింది. నేను ఏ ప్రలోభాలకూ లొంగలేదు. ఆత్మగౌరవం, విశ్వసనీయతను కోల్పోలేదు. జగన్‌లోనే మార్పు వచ్చింది." అని విజయసాయి అన్నారు.

# వి..జయకేతనం!

-మొదటిపేజీ తరువాయి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వేదికగా జనసేన పార్టీ జయకేతన సభకు సర్వసన్నాహాలు చేస్తోంది. పిఠాపురం కేంద్రంగా పార్టీ 12వ రాష్ట్ర స్థాయి ఆవిర్భావసభకు కనివినీ ఎరుగని భారీ ఏర్పాట్లు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కనివినీ ఎరుగని సునామీ విజయం సాధించి ఉవ్వెత్తున ఎగసిన జనసేన తన విజయ ప్రస్థానాన్ని గోదావరి జిల్లా వేదికగా పంచుకోవాలన్న సంకల్పంతో ఇక్కడే సభను నిర్వహిస్తోంది. అటు పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక ఆటుపోట్ల తర్వాత తొలిసారి ఎమ్మెల్యేగా విజయం రుచి చూసి రాష్ట్ర రాజకీయ దశ, దిశను గోదావరి జిల్లా నుంచే మార్చినందున పిఠాపురం ఎమ్మెల్యే హోదాలో సభను ఇక్కడే నిర్వ హిస్తున్నారు. మరోపక్క జనసేన అంటే ఉమ్మడి తూర్పు అనేలా పార్టీ ప్రస్థానం గడచిన పన్నెండేళ్లలో సాగింది. పవన్ ఉద్యమాలకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు.**

కాకినాడ- స్వర్ణసాగరం

జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడిక క్కడ పక్కా ఏర్పాట్లు చేస్తోంది. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలం గాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు. అయితే తొలుత అమరావతిలో మూడు రోజులు నిర్వహిం చాలని భావించిన ఆవిర్భావ సభను ఆ తర్వాత గోదావరి జిల్లాకు మార్చారు. జనసేనకు ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటి మెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణ యించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారాలు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవా లనే



ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజ య ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది.

**పోరాటమే ఊపిరిగా..**

జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికా రంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమ స్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసిం ది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పు గోదావరి జిల్లా నుంచే ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్ర మాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ఉమ్మడి జిల్లాలో గత వైసీపీ పాలనలో అన్నదాతలు తీవ్రంగా నలిగి పోయారు. సాగునీటి నుంచి గిట్టుబాటు ధర వరకు సమస్యలే. దీంతో 2019 డిసెంబరులో కాకినాడ కేంద్రంగా రైతు సౌభాగ్య దీక్షతో ప్రభు త్వాన్ని కదిలించారు. రహదారుల గుంతలతో జనం పడుతున్న నరకయాతన నేపథ్యంలో ప్రభుత్వాన్ని కదిలించడం కోసం 2021 అక్టోబ రులో రాజమహేంద్రవరంలో పవన్ పర్యటిం చారు. స్వయంగా రహదారులపై గుంతలు పూ డ్చారు. 2022లో కౌలురైతు భరోసా యాత్ర పేరుతో మండపేటలో అన్నదాతల కుటుంబాలకు సొంతంగా చెక్‌లు పంపిణీ చేశారు. ఇలా ఒకటేంటి అనేక సమస్యలపై చలించి కదిలారు. ఇలా ప్రతి కష్టంలోను జనసేన ఉమ్మడి తూ ర్పుగోదావరి జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్య మమై కదిలింది. అనేకసార్లు పవన్ మాట్లాడు తూ జనసేనకు అధికారం ముఖ్యం కాదని జనం సమస్యలు పరిష్కారమే కీలకమని ప్రక టించారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపిం చారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపో యింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కల యిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది. దీంతో అరాచక ప్రభుత్వాన్ని దించి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కింది. అయితే అధికారం అండతో గత వైసీపీ ప్రభుత్వం గోదా వరి జిల్లాను ధ్వంసం చేసి అరాచకంగా మా ర్చేసిందని ఎన్నికలప్పుడు పవన్ ధ్వజమెత్తారు. అందుకే గోదావరి జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకుండా చూసుకునే బా?ధ్యత తనది అని హెచ్చరించారు. పవన్ చేసిన శపథానికి గోదావరి ప్రజలు అండగా నిలబడి నిజం చేశా రు. ఉమ్మడి జిల్లాలో ఒక్కటంటే ఒక్క సీటూ వైసీపీకి రాకుండా గుండా సున్నా మిగిల్చారు.

# నా మనసు విరిగిపోయింది

-మొదటిపేజీ తరువాయి



వచ్చినా జగన్ బాగుండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అయితే, చుట్టూ ఉండే కోటరీ నుంచి బయటపడినప్పుడే జగన్‌కు భవిష్యత్తు ఉంటుందని, ఇంతకన్నా తాను చెప్పగలిగిందేమీ లేదన్నారు. "బయటినుంచి వెళ్లే సమాచారం తనకు అనుకూలంగా ఉంటున్నప్పుడు, ఆర్థికంగా, రాజకీయంగా తనకు లాభం ఉందనుకున్న వారిని మాత్రమే జగన్ వద్దకు కోటరీ పంపుతుంది. లేకపోతే దేవుడి వద్దకు చేరుకోలేం. నాయకుడు చెప్పుడు మాటలను నమ్మకూడదు. దానివల్ల నాయకుడితోపాటు పార్టీ, ప్రజలు కూడా నష్టపోతారు. వైసీపీలో ప్రస్తుతం అదే జరుగుతోంది." అని విజయసాయి వివరించారు. జగన్ మనస్సులో తనకు స్థానం లేదని తెలిసినప్పుడు మనస్సు విరిగిపోయిందని, ఇక వైసీపీలో కొనసాగాల్సిన అవసరం లేదని జగన్‌కు చెప్పి వచ్చేశానన్నారు. చుట్టూ ఉన్న వారి మాటలు వినవద్దని, ప్రజలకు భవిష్యత్తులో ఎంతో సేవ చేయాలని లండన్‌లో ఉన్నప్పుడు ఫోన్‌లో జగన్‌కు చెప్పానన్నారు. తిరిగి వైసీపీలో చేరే ఉద్దేశం లేదని స్పష్టంచేశారు. ఘర్‌వాపసీ తనకు వర్తించదని, ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నానని తెలిపారు. వేరే రాజకీయ పార్టీలో చేరే ఉద్దేశం లేదని తెలిపారు. సీఐడీ అధికారుల ఎదుట ఏ విషయాలు చెప్పానో, భవిష్యత్తులోను భగవంతుడి సాక్షిగా అవే విషయాలు చెబుతానని విజయసాయి వ్యాఖ్యానించారు.

# జగన్ సర్కారు ఫీజు బకాయిలు రూ.4,271 కోట్లు

-మొదటిపేజీ తరువాయి



నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యారంగంలో సంస్కరణలపై బుధవారం శాసన మండలిలో జరిగిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరిస్తామని చెప్పారు. విద్యా శాఖ తనకు భారంకాదని, తానే కావాలని బాధ్యతగా తీసుకున్నానని తెలిపారు. "సమాజంలో అసమానతలు పోవాలంటే విద్యతోనే సాధ్యం. గత వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో వాస్తవాలకు దూరంగా పని చేసి విద్యా ప్రమాణాలను దిగజార్చింది. సీబీఎసఈ విధానంపై ఎలాంటి కసరత్తు చేయలేదు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వకుండా, విద్యార్థులను సన్నద్ధం చేయకుండానే రాష్ట్రవ్యాప్తంగా 1000 ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎసఈ సిలబ్‌సను ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పాఠశాలల్లోని విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తే 90 శాతం మంది ఒక సబ్జెక్ట్‌లో ఫెయిలయ్యారు. అందుకే సీబీఎసఈని తాత్కాలికంగా వాయిదా వేశాం. విద్యారంగంలో దశల వారీగా సంస్కరణలు అమలుచేస్తాం. గత ప్రభుత్వంలో మాదిరిగా రాజకీయ పార్టీల రంగులు, ఫొటోలు లేకుండా విద్యార్థులకు ఇచ్చే స్కూల్ కిట్లను సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో అందజేస్తున్నాం. ప్రచార పిచ్చితో ఫొటోలు, రంగులకు గత ప్రభుత్వం చేసిన వృథా ఖర్చులు రూ.1000కోట్ల వరకు తగ్గించాం" అని లోకేశ్ అన్నారు.

**ఒక్క స్కూలూ మూతపడదు**

"జగన్ తమ కుటుంబ సభ్యులు, వైసీపీ కార్యకర్తలను యూనివర్సిటీలకు వీసీలుగా నియమించుకున్నారు. మా ప్రభుత్వం వచ్చాక ఐఐటీ ఖరగ్‌పూర్, ఎన్ఐటీ వరంగల్ లాంటి ప్రఖ్యాత విద్యాసంస్థలలో పనిచేసిన వారిని తీసుకువచ్చి వీసీలుగా నియమించాం. వాళ్లెవరూ మాకు బంధువులు కాదు.. మిత్రులూ కాదు. విశ్వవిద్యాలయాలకు పూర్వవైభవం తీసుకురావడం కోసం వీసీల నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తిచేశాం. వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో ఐటీఐ, పాలిటెక్నిక్‌లలో ప్రవేశాలు 69శాతానికి పడిపోయాయి. ప్రజాప్రతినిధుల సహకారంతో ఐటీఐ, పాలిటెక్నిక్‌లకు భవనాలు నిర్మించి, సిబ్బందిని సమకూరుస్తాం. ఇండస్ట్రీ కనెక్టివిటీ కరిక్యులమ్ తీసుకువస్తాం. రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ పాఠశాలను కూడా మూసివేయకూడదనేది మా లక్ష్యం. అందుకోసం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను బలోపేతం చేస్తాం. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులాన్ని పటిష్ఠం చేస్తాం. బాగా పనిచేసే ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి శిక్షణ ఇప్పిస్తాం. టీచర్ల కోసం అమరావతిలో వరల్డ్ క్లాస్ ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను పారదర్శకంగా రూపొందిస్తున్నాం. బదిలీలు, ప్రమోషన్ల కోసం టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌ను అమలులోకి తెస్తాం. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు విద్యాసంస్థల్లో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతి స్కూల్‌లో మొక్కలు పెంచేందుకు గ్రీన్ క్లబ్‌లను ఏర్పాటు చేస్తాం. సైన్స్ ఫెయిర్, కల్చరల్ ఫెస్ట్, వార్షికోత్సవాలను నిర్వహిస్తాం. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం 125 భవిత సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం" అని లోకేశ్ వివరించారు. అంతకు ముందు టీడీపీ ఎమ్మెల్సీలు వేపాటి చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, బీటీ నాయుడు, దువ్వారపు రామారావు, పీడీఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులపై సూచనలు చేశారు.

# బడుగుమాకులపల్లి వారపు సంత బహిరంగ వేలము

## కెనమాకులపల్లి గ్రామపంచాయతీకి రూ 26,60,000లక్షల ఆదాయం

శాంతిపురం స్వర్ణసాగరం




చిత్తూరు జిల్లా, శాంతిపురం మండల పరిధిలోని కెనమాకులపల్లి గ్రామ సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి జి.అశ్వత్థ నారాయణ ఆధ్వర్యంలో బడుగుమాకులపల్లి వారపు సంత బహిరంగ వేలము నిర్వహించారు. ఈ సందర్భంగా కెనమాకులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏ.వి.జయరాం మాట్లాడుతూ వేలం కోసుకున్న వ్యక్తులు నిబంధన ప్రకారం ఆవులు కానీ గొర్రెలకు కోళ్లకు అంగళ్లకు ప్రైవేటు వాహనాలకు కానీ అధికారులు నిర్ణయించిన రేటుని వసూలు చేయవలసిందిగా కోరడమైనది ఎవరైనా అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వాళ్ళ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు బడుగు మాకులపల్లె వారపు సంతలో నిర్వహిస్తున్న పశువుల సంత అవుపేడతో సహా ఎన్ శ్రీనివాసులు 11,15,000, వారపు సంత అంగళ్ల వి సుబ్రహ్మణ్యం 4,80,000, ఆటోలకు, ప్రైవేటు వాహనముల రుసుములు గణేష్ 5,30,000 గొర్రెలు, కోళ్ల గీతమ్మ 5,35,000 ఈ బహిరంగ వేలము ద్వారా హెచ్చుదారులు దక్కించుకున్నట్లు తెలిపారు. కెనమాకులపల్లి గ్రామపంచాయతీకి వారపు సంత వేలం ద్వారా మొత్తం 26,60,000లక్షలు ఆదాయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కెనమాకులపల్లి పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# పోలవరానికి రూ.2,704 కోట్లు

## ప్రాజెక్టు కోసం ప్రత్యేక ఖాతాలో జమ

స్వర్ణసాగరం అమరావతి



పోలవరం ప్రాజెక్టు పనులకు కేంద్రం రూ.2,704 కోట్ల అడ్వాన్స్ నిధులు విడుదల చేసింది. ఈ నిధులు బుధవారం రాష్ట్రానికి చేరాయి. కేంద్ర జలశక్తి ఆదేశాల మేరకు పోలవరం ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతాలో జమ చేశామని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు నరసింహ మూర్తి తెలిపారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ



**కోట స్వర్ణసాగరం మార్చి 12**

కోట మండలం,కొత్తపట్నం పంచాయతీలోని గోవిందపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సరస్వతి పూజ కార్యక్రమంలో కోట మండల టిడిపి నాయకులు కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరువూరు మురళి అధ్యక్షతన,తిరుపతి పార్లమెంటు ఎస్.ఎస్.ఎల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనొక్,కొత్తపట్నం పంచాయతీ టిడిపి బీసీ నాయకులు చెన్నపట్నం శీనయ్య,దక్షాది బాబు ఆధ్వర్యంలో కోట పట్టణానికి చెందిన మంజు ఫ్యాన్సీ దేవి సింగ్,నగేష్ దాతృత్వంతో విద్యార్థిని, విద్యార్థులకు,విద్యా సామాగ్రి అందించారు.ఈ సందర్భంగా తిరుమూరు మురళి ఇన్నమాల అనూక్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి జీవితంలో శిఖరాలు అధిరోహించాలన్నారు. తాము చదువుకున్న ఈ పాఠశాలలోనే అతిథులుగా రావడం వారికి చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులను గురువుల పట్ల విధేయతతో ఉంటూ,వారి నుంచి మంచి విషయాలు తెలుసుకుని మీ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవా లన్నారు. ఇంతకుముందు పాఠశాలలో సిబ్బంది తక్కువగా ఉన్నారని తెలపగా గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహాయంతో ఒక వాలంటరీని నియామకం చేశారని, అదేవిధంగా స్కూల్ కి కాంపౌండ్ గోడ కూడా ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టికి తీసుకోకపోవడం జరిగింది. త్వరలోనే వాటి పని కూడా మొదలు పెడతారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఏవిధమైన సహాయ సహకారాలు కావాలంటే తమకు తెలియజేస్తే ఆ విషయాన్ని ఎమ్మెల్యే సునీల్ దృష్టికి తీసుకొని వెళ్లి దానిని పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థిని ,విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ పదవ తరగతి విద్యార్థులకు పిల్లలకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లాయర్ కర్లపూడి దిలీప్ కుమార్, ఎస్.కె,షఫీ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాన్ని నిర్దేశించేది విద్యనే



**గుడిపాల స్వర్ణసాగరం మార్చి 12**

విద్యార్థి జీవితాన్ని నిర్దేశించేది విద్య అని ప్రధానోపాధ్యాయురాలు కాతుంబి అన్నారు విద్యార్థులు నేడు సమ్మె పాలన పాటించడం ద్వారా క్రమబద్ధమైన జీవిత అలవాట్లు మెరుగుపడతాయని అని కార్టూన్ బి విద్యా కమిటీ చైర్మన్ ఢిల్లీ బాయ్ కతెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ అని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతి తల్లిదండ్రులు లతోపాటు ఉపాధ్యాయులు కోరుకున్నారు విద్యార్థులు ఉన్నత స్థాయితో పాటు వివిధ ఎన్నో శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు కోరారు బుధవారం గుడిపాల మండలంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలా సమయంలో విద్యార్థుల ను ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు రైటింగ్ ఫ్యాడ్ పెన్ వితరణ



**స్వర్ణసాగరం తవణంపల్లె మార్చ్ 12**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మండలంలోని వెంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన విలేఖరి ప్రతాప్ రెడ్డి రైటింగ్ ఫ్యాడ్స్ పెన్లను పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా సరస్వతి పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది. రాబోవు 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామనికి సంబందించిన విలేకరి ప్రతాప్ రెడ్డి విద్యార్థులు అందరూ పరీక్షలు బాగా రాసి అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శాంతి, పి ఆర్ టి యు జిల్లా ఉప కార్యదర్శి ఏ విజయ్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్ కృష్ణ, హేమచంద్రరెడ్డి, రామచంద్ర, మురళి కృష్ణ, ఇనయ్ తులై బాష, ఉపాధ్యాయురాలు భార్గవి, నాగజ్యోతి,రాజేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాగలాపురం - స్వర్ణ సాగరం మార్చి12:**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం పట్టణంలోని వైయస్సార్సీపి నేతలు బుధవారం ఉదయం 10:30 గంటలకు వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకను మండల అధ్యక్షుడు అపరంజి రాజు,మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో నిర్వహించారు.వైయస్సార్సీపి నాయకులందరూ కలిసి వైయస్సార్సిపి ఆవిర్భావ దినోత్సవం 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15 వ సంవత్సరానికి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా దివంగత నేత డాక్టర్.వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కేక్ కట్ చేసి జండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ మోహన్ ముద్దియర్,పంచాయతీ ఉప సర్పంచ్ సునీత హరిబాబు,మాజీ సర్పంచ్ మురళి రెడ్డి,వార్డ్ మెంబర్లు చిరంజీవి రెడ్డి,రాజుల కండ్రిగ సర్పంచ్ భాస్కర్ రాజు,మాజీ ఎంపిటిసి దశరథ రెడ్డి,మాజీ సురుటపల్లి బోర్డ్ సభ్యుడు ఆనందయ్య, పడమర హరిజనవాడ ఎంపిటిసి అభ్యర్థి సుకుమార్,మాజీ ఏఎంసీ డైరెక్టర్లు కులశేఖర్ రెడ్డి,అలగేసన్,మాజీ పాఠశాల చైర్మన్ దేశన్, యువ నాయుకులు దొరవెల్,ఢిల్లీ,వైయస్సార్సీపి మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదలిన రెవిన్యూ యంత్రాంగం





### -వికెఆర్ వై కాలనీలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట

### భూ ఆక్రమణ, నిర్మాణాలు చేపడితే కేసులు తప్పవని హెచ్చరిక

**వరదయ్య పాలెం స్వర్ణ సాగరం మార్చి 12**

వరదయ్యపాళెం మండలాల సరిహద్దుల్లో పారిశ్రామిక నగరానికి పరిసర ప్రాంతంగా ఉన్నటువంటి వికెఆర్ వై కాలనీలో బుధవారం రెవిన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నారు.తహసీల్దారు రాజశేఖర్ ఆదేశాల మేరకు విఆర్వోలు చలపతి, హనీప్ , ఇద్దరు తలారిలతో కలిసి వికెఆర్ వై కాలనీ చేరుకుని, నిర్మాణ దశలో ఉన్న కట్టడాల పనులను అడ్డుకున్నారు.ఇక్కడ నిర్మాణాలకు సరైన అనుమతులు లేవని పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల , అక్రమ నిర్మాణాలకు పాల్పడితే పోలీసు కేసులు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

**తహసీల్దారు చర్యల పట్ల గ్రామస్తుల హర్షం....** గత కొన్ని రోజులుగా ఇక్కడ ఇబ్బందికరంగా మారిన అక్రమ నిర్మాణాలు పై తహసీల్దారు రాజశేఖర్ చర్యలు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అక్రమ నిర్మాణాలు ను అడ్డుకోవడంలో విశేషకృషి సల్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన ఉపాధ్యాయులు

**తవణంపల్లి మన న్యూస్ మార్చ్ 12**





మండలంలోని వెంగంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2024-25 సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న విద్యార్థులకు స్కూలు ఉపాధ్యాయులు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట సరస్వతి పూజ నిర్వహించి విద్యార్థులను ఉపాధ్యాయులు ఆశీర్వాదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రసాద్ రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు శాంతి, ఉపాధ్యాయ యూనియన్ పిఆర్టియు జిల్లా ఉప కార్యదర్శి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఏ విజయ్ భాస్కర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు తవణంపల్లె స్వర్ణసాగరం న్యూస్ రిపోర్టర్ ఎన్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## చిత్తూరులో దొంగల బీభత్సం.. చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు



**చిత్తూరు,స్వర్ణసాగరం,మార్చి12**

చిత్తూరు లోని గాంధీనగర్లో కాల్పుల కలకలం రేగింది. ఈరోజు ఉదయం సుమారు ఎనిమిది గంటలకు ఓ షాపులోకి చొరబడ్డ ఆరుగురు దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించారు. అప్రమత్తమైన యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు వెంటనే వచ్చి దొంగలను పట్టుకొనే ప్రయత్నం చేశారు. దీంతో ఓ వ్యక్తి మొదటి అంతస్తు నుంచి దూకడంతో గాయాలయ్యాయి. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు అతడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు. 2 తుపాకులు, బుల్లెట్లు స్వాధీనం చేసుకునట్లు సమాచారం.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైకాపా నేతలు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 12**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని నివాసంలో నెల్లూరు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు తలమంచి సురేంద్రబాబు ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి నేత గూడూరు ప్రభాకర్ రెడ్డి పాపిరెడ్డిపాలెం కు చెందిన తిరువళ్లూరుఈశ్వరయ్యులు మర్యాదపూర్వకంగా కలిసిఅభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు గట్టి కృషి చేస్తామని మాజీ సీఎంకు హామీ ఇచ్చారు

## వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఎగరవేత

### కార్యక్రమంలో భారీ ఎత్తున పార్టీ అభిమానులు

**ఐరాల మార్చి 12 స్వర్ణసాగరం**

వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐరాల మండలం హెడ్ క్వార్టర్ లో జండా ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి జండా వందనం చేశారు, అనంతరం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత జగనన్న ప్రజలకు అమలు చేసిన పథకాలను గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిత్య సురేష్ రెడ్డి,పూతలపట్టు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామచంద్ర, పూతలపట్టు నియోజకవర్గం ప్రచార విభాగం అధ్యక్షుడు ఆవుల రమణ ,పూతలపట్టు నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి. ఐరాల మండలం కో ఆప్షన్ నెంబర్ హరుణ్. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయ కులు దొరబాబు, లోకనాథ్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, నవాజ్ భాష. మల్లికార్జున్, రాజేష్.ప్రకాష్. మధు. మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల్భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు

ఏర్పేడు స్వర్ణ సాగరం :-

రాష్ట్రీయ సేవా సమితి రాస్ లోని రాస్ మహిళాభారతి పాపా నాయుడు పేట శాఖ మరియు మహిళా పొదుపు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం వారోత్సవాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మమత జాయింట్ సెక్రెటరీ రాస్ వారు మాట్లాడుతూ మహిళ విద్య, ఆర్థిక రాజకీయ, సామాజికంగానూ అభివృద్ధి జరుగుతున్నదని ఇది మహిళా చైతన్యానికి నిదర్శనమని వివరించారు. రాస్ సంస్థ మహిళల అభ్యున్నతికి వ్యక్తిత్వ వికాసానికి శిక్షణలు, చేతివృత్తుల శిక్షణలు, సంఘాల ద్వారా ఆర్థిక క్రమశిక్షణ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారు వినియోగించుకోగలరని మహిళలకు రాస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేసినారు. శ్రీ ఆంజనేయులు మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాపా నాయుడుపేట శాఖ,వారు మాట్లాడుతూ రాస్ సంస్థ ఎన్నో సమాజాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినందించడం జరిగింది. సంఘాలకు బ్యాంకు ద్వారా ఎలాంటి అసౌకర్యం లేకుండా సేవలను అందించుటకు సిద్ధంగా ఉంటామని ఇదే విధమైన చైతన్య మహిళలు కలిగి ఉండాలని తెలియజేశారు.గిరిజ ఏ ఎస్ ఐ దిశ పోలీస్ స్టేషన్ తిరుపతి వారు మాట్లాడుతూ మహిళలు వారి పిల్లలను క్రమ శిక్షణతో పెంచాలని రోజువారి స్కూలు, కాలేజీ, వ్యక్తిగత ఇతర సమస్యలను షేర్ చేసుకోవాలంటూ వారితో ఫ్రెండ్లీగా ఉండేలా చూసుకోవాలని వివరించారు. మహిళలకు కాలేజీల్లో నైనా బయట, ఇంటి వద్ద, పని చేసే ప్రదేశంలోనైనా ఇబ్బంది ఉంటే దిశ తెలియజేస్తే మేము తగిన భద్రత కల్పిస్తామని వివరించినారు. దిశ కు తెలియజేయవలసిన నంబర్లు 100,112 దిశా యాప్ సమాచారాన్ని తెలియజేయగలరు.మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు అయినా భరతనాట్యం, జానపదాలు పాటలను శ్రవణం నైనానందం ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా వృద్ధులకు చేతి కర్రలు, వాకర్ ట్రైపాడ్లు దుప్పట్లు ట్రైసైకిళ్లు బియ్యము కందిపప్పు వంటనూనె వంటి వస్తువులను ఉచితంగా పేదలకు వికలాంగులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ రాజశేఖర్ నాయుడు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ , శ్రీ వేణుగోపాల్ చౌదరి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, రాస్., శ్రీ అన్నాదొరై డైరెక్టర్ మత్తుమందు బానిసలు పునరావాస కేంద్రం. తపోవాని మిస్ మేనేజర్ రాస్ , శ్రీమతి కవిత కౌన్సిలర్ కుటుంబ సలహా కేంద్రం రాస్ . రాస్ మహిళాభారతి సిబ్బంది శ్రీ బాలాజీ రెడ్డి ప్రాజెక్ట్ అధికారి ఓటీ వెంకట్ కుమార్ ఫీల్డ్ అధికారి, సీ.ముని పార్థసారథి మిస్ , జయప్రకాష అప్పుల విభాగాధిపతి అని మేటర్ లు కౌన్సిలర్లు మరియు ఇతర సిబ్బంది మరియు పొదుపు సంఘాల సభ్యులు 342 మంది పాల్గొనడం జరిగింది.



# బీసీ పాఠశాలలో అదనపు వసతిగదుల నిర్మాణానికి భూమిపూజ

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం బీసీ కాలనీలో ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహ ప్రాంగణంలో మూడు అదనపు గదుల నిర్మాణానికి ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ హజ్మీ కచోకాసేన్ భూమి పూజ చేశారు. బుధవారం జిల్లా బీసీ సాంఘిక సంక్షేమ అధికారిని జోష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ ఎండి హజ్మీకచోకాసేన్ చేతుల మీదుగా అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భూమిపూజ జరిపారు.ప్రస్తుతం బీసీ కళాశాల విద్యార్థులు నివాసముంటున్న హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దీని బాగు కోసం సాంఘిక సంక్షేమ అధికారులు ప్రయత్నాలు చేశారు. అయితే భవనం మరమ్మత్తు చేసిన ప్రయోజనం ఉండదని ఇంజనీరింగ్ అధికారులు స్పష్టం చేశారు.దీంతో కొత్తగా అదనపు గదుల నిర్మాణానికి సంబంధించి శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి అభ్యర్థన మేరకు ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ యాజమాన్యం ముందుకు వచ్చింది.దాదాపు యాభైరెండు లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో మూడు అదనపు గదులు నిర్మించడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. ఈ నేపథ్యంలోనే అదనపు గదుల నిర్మాణానికి ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ ఎండి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎండి హజ్మీకచోకాసేన్ మాట్లాడుతూ ఏడు నెలల్లో అదనపు గదుల నిర్మాణాన్ని పూర్తి చేసి అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి, బిసి సహాయక సాంఘిక సంక్షేమ అధికారి కృష్ణయ్య, స్థానిక హాస్టల్ వార్డెన్ గంగాధరం,బీసీ బాలికల వసతి గృహం వార్డెన్ జైకుమారి,బుచ్చినాయుడు కండ్రిగ బిసి బాలుర వసతిగృహం వార్డెన్ రామయ్య,ఎన్ఎస్ కంపెనీ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.



# పని ప్రదేశాల్లో ఇబ్బందులపై మహిళా సంక్షేమ కమిటీ సమావేశం



చిత్తూరు, స్వర్ణసాగరం,మార్చి12

పని ప్రదేశాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేధింపుల నిషేధం, నియంత్రణ, పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీవోఎస్ హెచ్ చట్టం మేరకు నగరపాలక పరిధిలో మహిళా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. బుధవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, ఇతర సమస్యలను నివారించడం, నియంత్రించడంలో భాగంగా పీవోఎస్ హెచ్ చట్టంలో భాగంగా కార్యాలయంలోని మహిళా అధికారులు, ఎన్జీవో, మహిళా న్యాయవాదితో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటీ నెలలో ఒకసారి సమావేశమై మహిళల నుంచి అభిప్రాయాలను, ఫిర్యాదులను స్వీకరిస్తుందన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో విధులు నిర్వహించేందుకు వీలుగా కమిటీ విధులు నిర్వహిస్తుందన్నారు. ఏసీపీ సుభప్రధ, ప్రిసైడింగ్ అధికారిగా, డీఈఈ టి. శ్రావణి కన్వీనర్ గా, సీనియర్ అసిస్టెంట్ వి.తనూజ, ఎన్జీవో నుంచి ఐహెచ్ఆర్పీసీ కార్యదర్శి శోభారాణి, న్యాయవాది పి.నిషిత సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా పి.లోకేష్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్పంచ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జన సైనికులు






ఐరాల మార్చ్ 12 స్వర్ణ సాగరం

సర్పంచ్ లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జనసైనికులు. ఐరాల మండలం పాతపాళ్యం పంచాయతీ సర్పంచ్ లోకేష్ రాయల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జనసేన నాయకులు, నాగమండ్లపల్లి పంచాయతీ సంత వద్ద ఏర్పాటుచేసిన లోకేష్ ని అభిమానులు గజమాలతో, దుశ్శాలతో ఘనంగా సన్మానించారు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని వినయ్ రాయల్, రజాక్, ఆధ్వర్యంలో భారీగా 14 కేకులను ఒకే స్థలంలో కట్ చేసిన లోకేష్ రాయల్, అనంతరం కార్యక్రమా నికి విచ్చేసిన జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకి కేక్ ని పంచిపెట్టారు, కార్యక్రమానికి వచ్చిన సుమారు 200 మందికి భోజనాలను అరేంజ్ చేశారు, లోకేష్ మాట్లాడుతూ 14వ తేదీ పిఠాపురంలో జరగనున్న ఆవిర్భవ దినోత్సవం మనకు భారీగా తరలి కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని అభిమానం మీకు పిలుపునిచ్చారు.

# శ్రీసిటీని సందర్శించిన ఏపీఐఐసీ చైర్మన్




స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీసిటీని ఈరోజు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా సంస్థ (ఏపీఐఐసీ) చైర్మన్ ఎం.రామరాజు శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ డైరెక్టర్ ముకుంద రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. రామరాజు ఎంతో ఆసక్తితో శ్రీసిటీలోని వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం శ్రీసిటీ పరిసరాలలో పర్యటించి పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించారు. పెప్సికో పరిశ్రమను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. రామరాజు పర్యటనను తాము గౌరవప్రదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీఐఐసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇది మొట్టమొదటి శ్రీసిటీ సందర్శన కాగా, ఆయన పరిశీలనలు, సూచనలు తమకెంతో విలువైనదంటూ తన సందేశంలో పేర్కొన్నారు.

# వైకాపా ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

పెళ్లకూరు స్వర్ణసాగరరం మార్చు 12.



మండలంలోని పెళ్ళకూరు చెంబెడు గ్రామాల్లో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పెళ్లకూరు, చెంబేడు గ్రామాలలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవంను చాలా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు నన్నం ప్రెస్కిల్లా,మండల వైస్ ఎంపీపీ బెల్లపు వెంకటరాఘవ రెడ్డి, మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, నాయకులు బాలాజీ రెడ్డి, మునిరాజ, వంశీ, గణేష్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భక్తురాలు పోగొట్టుకున్న బ్రాస్లెట్ గాజు భక్తురాలికి అందజేసిన ఆలయ అధికారులు



కాణిపాకం, మార్చ్ 12 స్వర్ణ సాగరం

భక్తురాలు పోగొట్టుకున్న బ్రాస్లెట్ గాజును భక్తురాలికి అప్పజెప్పిన ఆలయ అధికారులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం నందు స్వామి వారి దర్శనార్థమై బంగారుపాళ్యం మండలం, నల్లంగాడు గ్రామానికి చెందిన సి.కీర్తన అనే మహిళా తన కుటుంబ సభ్యులతో ఉదయం దర్శనార్థమై విచ్చేసిన భక్తురాలు తన చేతిలోని బ్రాచ్లెట్ గాజు సుమారు 14 గ్రాములు ఆలయంలో జారీ పడింది, దేవస్థానం నందు పనిచేయు అటెండర్ వీరముణి గమనించి హెూంగార్డెన్ హెడ్ వినాయకం తో కలిసి ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు కి అందజేసి పోగొట్టుకున్న భక్తురాలికి అందజేశారు.

# 2029 లో ప్రజలు తమ వైపే

## వైఎస్ఆర్సిపి పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా వైకాపా నేతల ధీమా

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 12



రాష్ట్రంలో కూటమి పాలన పట్ల దాదాపు పది నెలలకే విసుగు చెందిన ప్రజలు 2029 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి కి పట్టం గట్టనున్నారని తోటపల్లి గూడూరు మండలంలో బుధవారం నిర్వహించిన వైయస్సార్సీపి వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. మొదట మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ మాజీ సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు మార్కెటింగ్ కమిటీ సభ్యులు మన్నెంసుబ్రహ్మణ్యం గౌడ్ మాట్లాడుతూతమ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం 14 సంవత్సరాలు ముగిసి 15వ సంవత్సరంలో అడుగుపెట్టిందని తెలిపారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందన్నారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం ద్వారా ప్రజలకు మేలు జరిగిందన్నారు .కూటమి పాలకులు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైనారని పేర్కొన్నారు ప్రభుత్వం పది నెలల పాలన లో అభివృద్ధి లేకపోగా వైఎస్ఆర్సిపి నేతలను కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని పోలీసు కేసులతో వేధిస్తున్నారని తెలిపారు ప్రజలు వాస్తవాలు గ్రహించారని 2029లో తమ పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమండల వైఎస్సార్సీపీ నేతలు ఇసనాక రమేష్ రెడ్డి మన్నెంచిరంజీవి గౌడ్ టంగుటూరు పద్మనాభరెడ్డి నెల్లిపూడి సునీల్ రెడ్డి కాల్తి రెడ్డి సుబ్బారావుతిరువళ్లూరు ఈశ్వరయ్య మహిళా నేతఎంబెటి సంధ్యారాణితిరుపతయ్య కుల్లూరుశేషయ్య కాయలమణిముసలి పరంధామయ్యవైకాపా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళలు సేవింగ్స్ ఖాతాలు నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి



అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ అవగాహన సమావేశంలో బ్యాంక్ అధికారులు

నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 12

మహిళలుబ్యాంకులు నిర్వహిస్తున్న సేవింగ్స్ ఖాతాలు నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సేవా సంస్థ ప్రతినిధులతో పాటు బ్యాంక్ అధికారులు పేర్కొన్నారు.ఆర్బిఐ ఆధ్వర్యంలో బుజ బుజ నెల్లూరులోబుధవారం అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు పొదుపు గ్రూపులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ జీవిత ఎఫ్ ఎల్ సి ప్రతినిధి రవిశంకర్ యూనియన్ బ్యాంక్ ఆర్ సి బి డైరెక్టర్ కాశయ్య కార్పొరేటర్ నరసింహారావునాగేశ్వరరావు సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు బాజీ తమ తమ సందేశాలలో బ్యాంక్ నిబంధనలు నామినేషన్ ప్రక్రియ సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతదితర విషయాలను గురించి వివరించారు.ఈ సందర్భంగా కళాకారు లులీలమ్మ శేషు కుమార్ నరసింహులు ఆలపించిన ఉత్తేజ గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి

# పూతలపట్టు ఎం ఎల్ ఏ డాక్టర్ కలికిరి మురళీమోహన్ వినతి రైతుల హర్షం

అసెంబ్లీలో మాట్లాడుతున్న పూతలపట్టి ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

ఐరాల ,మార్చ్12 స్వర్ణ సాగరం



ఐరాల మండలం, పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాల్యం, యాదమరి, తవణంపల్లి, ఐరాల మండలాల్లో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, గత కొన్ని సంవత్సరాలుగా ఏనుగుల బెడద తీవ్రంగా పెరిగింది. పంట పొలాలను నాశనం చేయడంతో పాటు, ఏనుగుల దాడుల వల్ల రైతులు తీవ్రంగా గాయపడటం, కొందరు ప్రాణాలు కోల్పోవడం వంటి దురదృష్టకరమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కృషి చేస్తున్నారు. ఏనుగుల దాడుల నుంచి రైతులను మరియు వారి పంటలను రక్షించేందుకు, దాడులకు గురయ్యే ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను, సంబంధిత మంత్రిత్వ శాఖను ఆయన శాసనసభ వేదికగా కోరారు. ఎన్నో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యను ప్రభుత్వం ముందు ఉంచడం పట్ల ఈ నాలుగు మండలాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న ఎం ఎల్ ఏ కృషిని వారు అభినందిస్తున్నారు.

# పని ఒత్తిడి తగ్గించండి ఎంపీడీవో కి కార్యదర్శిల వినతిపత్రం అందజేత



ఐరాల, మార్చి 12 స్వర్ణ సాగరం

పని ఒత్తిడి తగ్గించండి ఎంపీడీవో కి కార్యదర్శిల వినతిపత్రం అందజేత. బుధవారం ఐరాల మండలం ఎంపీడీవో కార్యాలయం పని ఒత్తిడి తగ్గించండి ఎంపీడీవో కి కార్యదర్శిలు వినతి పత్రం అందజేశారు, వివిధ రకాల సచివాలయం సర్వేలు గ్రామపంచాయతీకి సంబంధించిన పనుల పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, పని ఒత్తిడి తగ్గించేలా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలని ఐరాల మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అందరూ ఎంపీడీవో ధనలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు.

# కొయ్యలగూడెం లో బాలికల బీసీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేఘాల దేవి

కొయ్యలగూడెం మర్చి 12 స్వర్ణ సాగరం



కొయ్యలగూడెం లో బాలికల బీసీ హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ. గంగిరెడ్ల మేఘాలదేవి తనిఖీలో భాగంగా బాలికలను మీకు అందించే ఆహారం ఎలా ఉంటుంది అని అడగగా మాకు 9 నెలలు నుండి మంచి ఆహారం ఇస్తున్నారని గతం కంటే మెరుగ్గా వున్నట్లు మేఘాలదేవి కి బాలికలు తెలియచేశారు దింతో ఆమె సంతోషంవ్యక్తం చేశారు హాస్టల్ వార్డెన్ కుసుమ తో మాట్లాడుతూ.చాల దూరప్రాంతాలనుండి విద్యార్థినిలు వచ్చి వుంటున్నారు అని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండాచూచు కొనే బాధ్యత మీదేనని, ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తెలియ చేయాలని వార్డెన్ కు తెలిపారు.అనంతరం బాలికలతో ముచ్చటించి ఎంతమంది స్ట్రెంత్ అని అడగగా 48 మంది అని జవాబు ఇవ్వటం జరిగింది. మీ వార్డెన్ మిమ్మల్ని ఎలా చూచు కుంటున్నారని అడగగా బాలికల మా ఇంటివద్ద మా తల్లి ఎలా చూచు కొంటారో ఇక్కడ అలానే చూచు కొంటారని సమాధానం చెప్పారు ఎలాంటి సమస్య వచ్చిన నాకు తెలియచేయండి అని విద్యార్థినులకు మేఘాలదేవి చెప్పటం జరిగింది.

# రూ. 8 లక్షలతో అంగన్వాడి కేంద్రంకు ప్రహరీ నిర్మాణం



టిడిపి నాయకులు ఎల్లు గురుమూర్తి, వేలూరు అనిల్ రెడ్డి

స్వర్ణ సాగరం ఓజిలి మార్చి 12:

మండలంలోని అత్తివరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం కు ప్రహరీ నిర్మించేందుకు బిజెడి ఆక్స్రైడ్స్ పరిశ్రమ యాజమాన్యం ముందుకొచ్చింది. రూ.8 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ కు బుధవారం కుందాం సహకార సంఘం మాజీ అధ్యక్షులు కనుమూరు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు ఎల్లు గురుమూర్తి, వేలూరు అనిల్ రెడ్డిలు పరిశ్రమ యాజమాన్యం సభ్యులతో కలిసి లో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో గ్రామంలోని మూగ జీవాలు ఆవరణను అపరిశుభ్రం చేస్తూ ఉన్నాయన్నారు. వర్షాకాలంలో చిన్న పిల్లలు అంగన్వాడీ కేంద్రంలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతూ ఉండేవారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రంలో ప్రహరీ నిర్మించాలని స్థానిక టిడిపి నాయకులు ఎల్లు గురుమూర్తి, అనిల్ రెడ్డిలు పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన పరిశ్రమ యాజమాన్యం రూ. ఎనిమిది లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో ప్రహరీ నిర్మించేందుకు భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రం కు ప్రహరీ నిర్మించేందుకు ముందుకొచ్చిన బిజెడి ఆక్స్రైడ్ పరిశ్రమ యాజమాన్యం కు అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





## దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కు నివాళులర్పించిన నాయకులు

వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణ

స్వర్ణ సాగరం ఓజిలి మార్చి 12:

పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసి, వారి అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎనలేని సేవలందించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథరెడ్డి పేర్కొన్నారు. ఓజిలి బస్టాండ్ సెంటర్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేసి, ర్యాలీగా వైఎస్ఆర్ విగ్రహం చేరుకున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ హరనాథ్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 వసంతాలు పూర్తిచేసుకుని 15వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పేదలందరికీ అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, పొదుపు సభ్యులు తదితర అన్ని సామాజిక వర్గాలకు జగన్మోహన్ రెడ్డి న్యాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీల నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రతి నాయకుడు సైనికుడిలా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, మాజీ మండల కన్వీనర్ దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, యువత, మహిళ, ఎస్సి సెల్ అధ్యక్షులు బట్టా పృథ్వి కుమార్ యాదవ్, పాకనాటి ప్రవీణ, జడ చంద్ర, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, ఎంపీటీసీ గుంట మడుగు రఘురామరాజు, నాయకులు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, కొండూరు దామోదర్ రాజు, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, ఏకశిరి గోపాలయ్య, పాదర్తి రాములునాయుడు, ఎద్దు చిన్న పెంచలయ్య, కొండూరు రామ్మూర్తి రాజు, ఈశ్వర్ రాజు రామచంద్ర రాజు, బట్టా అనిల్ కుమార్ యాదవ్, కుమార్ నాయుడు, సురేష్, రామయ్య, సుబ్బరాయులు, బెల్లం సుబ్బరాయుడు, చిట్టేటి తిరుపాలయ్య, మహేష్ కుమార్, శ్రీనివాసులు, ముత్యాలయ్య, ఖాజా బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పంట ఉత్పత్తుల స్టాల్ ను ప్రారంభించిన :జిల్లా కలెక్టర్

## ఖరీఫ్ -2025 కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయండి

చిత్తూరు, స్వర్ణసాగరం,మార్చి12



జిల్లాలో వరి, చెరకు, మామిడి పంటతో పాటు లాభసాటి వాణిజ్య పంటలు సాగు వైపు రైతుల దృష్టి మరల్చాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొనారు.బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల సమన్వయంతో ఖరీఫ్ %-% 2025 కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రకృతి వ్యవసాయం పంట ఉత్పత్తుల స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు వరి, చెరకు, మామిడి మొదలగు పంటల పై ఆధారపడి ఉన్నారని, చాలా కాలం నుండి ఒకటే రకమైన పంటను పండిస్తున్నారన్నారు. దీని ద్వారా పంట దిగుబడి తగ్గి నష్టపోతున్నారన్నారు. పంట మార్పిడి విధానం, బహుళ పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాల సరఫరా, భూసారం, ప్రభుత్వ పథకాలు తదితర అంశాల పై గ్రామ స్థాయిలో మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రైతుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఖరీఫ్ - 2025 కార్యాచరణ పై ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను రైతులకు వివరించి ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 2024-25 సంవత్సరంలో ఇప్పటి వరకు 37,861 మంది రైతులచే 41,127 ఎకరాల ప్రకృతి వ్యవసాయ సాగు సాధించామన్నారు. జిల్లాలో ప్రధానంగా పండిస్తున్న వరి, చెరకు, మామిడి పంటలతో పాటు అరటి, బొప్పాయి, పనస వంటి వాణిజ్య పంట సాగు వైపు రైతుల ఆలోచన మార్చే విధంగా కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. గ్రామాలలో నిరుపేద, పేద కుటుంబాల రైతుల మెరుగైన జీవనోపాధుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉద్యాన పంటల సాగు, లాభాలను రైతులకు వివరించి గ్రామాలలో కొంత శాతం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని, ప్రారంభ దశలో ఆశించినంత దిగుబడి, లాభాలు రాకపోయినా భవిష్యత్తులో అధిక దిగుబడి, లాభాలను రైతులు చూడవచ్చన్నారు. దిగుబడి, మార్కెటింగ్ ఆశాజనకంగా ఉంటే అధిక శాతం రైతులు వాణిజ్య పంటల సాగు వైపు మొగ్గు చూపుతారన్నారు. పంట సాగు పద్ధతులలో మెళకువలు నేర్పి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహకరించాల న్నారు. గ్రామాలలో ఎస్ హెచ్ జి లలో చాలా వరకు రైతు లు ఉన్నారని, ప్రభుత్వం అందిస్తున్న ఋణాలను నాణ్యమైన విత్తనాల కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ కూలీలకు వాడుకునేలా ఎంఏఓ, ఎంహెచ్ఓ లు అవగాహన కల్పించాలన్నారు. బిందు, తుంపర సేద్యం విధానం ద్వారా జిల్లాలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళికృష్ణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, రైతులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో దివంగత వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళి అర్పించి, అక్కడి నుంచి "యువత పోరు"కు బయలుదేరి వెళ్లిన ఈరలక్కప్ప , వైసీపీ శ్రేణులు

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 12



దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం పురుడు పోసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల గుండె చప్పుడు అని మడకశిర వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం నియోజకవర్గ కేంద్రం మడకశిరలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఈరలక్కప్ప మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ఆంధ్ర రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చేందుకు తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచారు. ఈ క్రమంలో ఆయనకు వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు సృష్టించినా ఎదుర్కొన్నారు. అప్పటి కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలు కుమ్మక్కై ఆయనను ఏకంగా 16 నెలలు జైలు పాలు చేసిన ప్రజల కోసం ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా నేనున్నానంటూ ముందుకు కదిలారు. పాదయాత్రలో సమస్యలు వింటూ "నేను విన్నాను, నేనున్నాను" అని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పుట్టుకొచ్చిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, 2019 ఎన్నికల్లో దేశ చరిత్రలో రికార్డు స్థాయి చరిత్ర సృష్టించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజు నుండి ప్రజా సంక్షేమం-అభివృద్ధికి అహర్నిశలు తపించారు. గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పి దేశంలోనే మన రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీ 9 నెలల్లోనే ఆ పార్టీల మోసపూరిత వైనాలను ప్రజలు గుర్తించారు. అందుకే అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి ఈరలక్కప్ప ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. మడకశిర నియోజకవర్గం అన్ని మండలాల నుంచి భారీగా పార్టీ శ్రేణులు, యువత, విద్యార్థుల, నాయకులు ఎస్ ఎల్ ఈరలక్కప్ప వెంట వెళ్లారు. అనంతరం పుట్టపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ

గుడిబండ స్వర్ణ సాగరం మార్చి 12




మండల కేంద్రంలోని కుమ్మర నాగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం నాడు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కెనరా బ్యాంకు గుడిబండ శాఖ తరపున పాఠశాల విద్యార్థులకు దాదాపు 90000 రూపాయలు విలువచేసే ఆర్వో ప్లాంట్ మరియు గ్రంథాలయానికి అవసరమైన దాదాపు 20వేల రూపాయలు విలువ చేయు కేబుల్ లను వితరణ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా గుడిబండ కెనరా బ్యాంక్ సిబ్బందిని ఉపాధ్యాయులు పూలమాల, శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఎంవి మల్లయ్య, మేనేజర్ సాయి సిద్ధార్థ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ప్రభాకర్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ రాధమ్మ, గ్రామ పెద్దలు లోకేష్, ఉపాధ్యాయులు,బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఆక్రమణలు తొలగించండి




-డీయస్పీ నరసింహమూర్తి

శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి ఆదేశించారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన వీధుల్లో బుధవారం తన సిబ్బందితో కలసి పర్యటించారు. ప్రధాన వీధుల్లో ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే విధంగా ఉన్న దుకాణాలను ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణదారులతో మాట్లాడుతూ... రోడ్లను ఆక్రమిస్తూ దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. ఈ కారణంగా వాహనదారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి దుకాణదారులు సహకరించాలని డీయస్పీ నరసింహమూర్తి కోరారు. లేదంటే రోడ్లను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ సీఐ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





# ఓటీటీలో శర్వానంద్ 'మనమే'

శర్వానంద్, కృతీ శెట్టి హీరో హీరోయిన్లుగా, చైల్డ్ ఆర్టిస్టు విక్రమాదిత్య కీలక పాత్రలో నటించిన చిత్రం 'మనమే'. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన చిత్రం ఇది. సుమారు ఏడాది తర్వాత ఓటీటీలోకి రానుంది. ఈమేరకు తాజాగా ప్రకటన కూడా వచ్చేసింది. పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేదు. కానీ, బాక్సాఫీసు వద్ద లాభాలను తెచ్చిపెట్టింది. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా 'మనమే' సినిమా ఓటీటీ వివరాలను మేకర్స్ ప్రకటించారు. మార్చి 7న 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ చిత్రం విడుదల కానుందని అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. మనమే చిత్రం విడుదల సమయంలో బాక్సాఫీస్ బరిలో పెద్దగా సినిమాలు లేకపోవడంతో శర్వానంద్‌కు ప్లస్ అయింది. మనమే కథా నేపథ్యం చాలా బాగుంటుంది. ఇందులో వినోదంతో పాటు భావోద్వేగాలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతాయి. హీరో శర్వానంద్ బైక్ రేసింగ్‌తో ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. శర్వా నంద్ హీరోగా అభిలాష్ కంకర్ డైరెక్షన్‌లో 'రేజ్ రాజా' (ప్రచారంలో ఉన్న టైటిల్) అనే మూవీ రూపొందుతోంది. ఈ చిత్రంలో మోటారు బైకు రేసర్‌గా శర్వానంద్ నటిస్తున్నారు. 1990 నుంచి 2000ల మధ్య కాలంలో జరిగే ఈ స్పోర్ట్స్ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. త్వరలోనే ఈ మూవీని రిలీజ్ చేయాలనుకుంటున్నారు మేకర్స్. ఇదిలా ఉంటే... స్పోర్ట్స్ డ్రామా జానర్‌లో సినిమాలు చేసిన అనుభవం శర్వానంద్‌కు ఉంది. 'మళ్ళీ మళ్లీ ఇది రాని రోజు (2015)' మూవీలో రన్నింగ్ రేసర్‌గా, 'పడి పడి లేచే మనసు (2018)' మూవీలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా శర్వానంద్ నటించి, మెప్పించిన సంగతి తెలిసిందే.



# నాకు పవన్ కళ్యాణ్ గారంటే చాలా ఇష్టం

"నాకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారంటే చాలా ఇష్టం. 'ఖుషి' నాకు బాగా నచ్చింది. ఎన్ని సార్లు చూశానో కూడా లెక్కలేదు. అలాగే, 'పుష్ప'రాజ్ అల్లు అర్జున్ కూడా ఇష్టమే అన్నారు హీరోయిన్ దివ్య భారతి జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా 'కింగ్స్టన్' ఈ శుక్రవారం తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్ గా నటించారు. 'బ్యాచిలర్' తర్వాత జీవీ ప్రకాష్ కుమార్ సరసన మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. 'మహారాజా'లో కనిపించింది కాసేపే అయినా నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా తెలుగులో కూడా బాగా ఆడింది. తమిళంలో ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్ కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా 'కింగ్స్టన్'లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్ కుమార్ చాలా కష్టపడ్డారు. 'బ్యాచిలర్'లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... 'కింగ్స్టన్'లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరంలోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరో గాళ్ ఫ్రెండ్ రోల్. ఊరిని కాపాడటం కోసం హీరో ప్రయత్నిస్తే హీరోయిన్ ఎలా సాయం చేసింది? అతనితో సముద్రంలో ఎందుకు వెళ్ళింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. 'కింగ్స్టన్'ను ఫ్రాంచైజీలో కూడా నా పాత్ర ఉంటుంది. తర్వాత పార్టుల్లో కూడా నా రోల్ కంటిన్యూ అవుతుంది. ఇందులో నేను యక్షన్ సీన్స్ చేశా. చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను. ఆడియన్స్ ఎప్పుడు సినిమా చూస్తారా? అని ఎగ్జైటెడ్ గా ఉన్నాను. తమిళంలో రెండు సినిమాలు చేశా. విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. తెలుగులో రెండు ప్రాజెక్ట్స్ డిస్కషన్లో ఉన్నాయి.



# మోహన్ లాల్ సినిమాకు పోటీ కష్టాలు


మలయాళం బ్లాక్ బస్టర్ లూసిఫర్ కొనసాగింపుగా వస్తున్న ఎల్2 ఎంపురాన్ ఈ నెల 27 విడుదలకు రెడీ అవుతోంది. కేరళలో భారీ బిజినెస్ జరుపుకుంటున్న ఈ యాక్షన్ డ్రామాకు ఇతర భాషల్లో పోటీ వల్ల చిక్కులు తప్పడం లేదు. ముఖ్యంగా తెలుగు సంగతి చూస్తే మార్చి 28 నితిన్ రాబిన్ హుడ్, సితార మ్యాడ్ స్క్వేర్ ఒకే రోజు వస్తున్నాయి. బలమైన డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ వల్ల రెండింటికి సరిపడా థియేటర్లకు ఇప్పటి నుంచే అగ్రిమెంట్లు చేసుకుంటున్నారు. ఇంకోవైపు ఓ రెండు రోజులు అటుఇటు సల్మాన్ ఖాన్ సికందర్ వస్తుంది. దానికి మల్టీప్లెక్సుల కేటాయింపులు ఎక్కువగా ఉంటాయి. ఇవి చాలవన్నట్టు విక్రమ్ వీరధీర శూరన్ పార్ట్ 2 అదే మార్చి ఇరవై ఏడున దిగుతోంది. మోహన్ లాల్ తో పోల్చుకుంటే టాలీవుడ్ లో విక్రమ్ కే మార్కెట్ ఎక్కువ. సో ప్రాథమిక మద్దతు చియాన్ కే ఉంటుంది. అయితే ఎల్2 ఎంపురాన్ దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తెలుగు ప్రమోషన్, డిస్ట్రిబ్యూషన్ ని తేలిగ్గా తీసుకోవడం లేదట. సలార్, ఎస్ఎస్ఎంబి 29 నటుడిగా తనకు పెరిగిన పాపులారిటీని వాడుకుంటూనే వీలైనంత పబ్లిసిటీ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడని సమాచారం. మైత్రి లేదా ఆసియన్ సురేష్ ఎవరో ఒకరు పంపిణి పరంగా సపోర్ట్ చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని సమాచారం. ఇవన్నీ ఎలా ఉన్నా ఎల్2కి మన దగ్గర పెద్దగా బజ్ లేదు. ఎందుకంటే లూసిఫర్ డబ్బింగ్ వెర్షన్ తొలినాళ్లలో ఏపీ, తెలంగాణలో పెద్దగా ఆడలేదు. దాన్నే చిరంజీవి గాడ్ ఫాదర్ గా రీమేక్ చేస్తే యావరేజ్ అయ్యింది. సో ఎల్2 కోసం ఎదురు చూస్తున్న జనాల సంఖ్య తక్కువే.



# దేవర 2 ప్లానింగ్ ఎక్కడిదాకా వచ్చిందంటే

గత ఏడాది సెప్టెంబర్ లో విడుదలై బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న దేవరకు కొనసాగింపుకి రంగం సిద్ధమవుతోంది. ఇన్ సైడ్ రిపోర్ట్స్ ప్రకారం దర్శకుడు కొరటాల శివ బృందం గత మూడు నెలలుగా ఆ పని మీదే ఉంది. అసలైన కథ ఇందులోనే ఉంటుందనే తరహాలో ఫస్ట్ పార్ట్ క్లైమాక్స్ ని ముగించడంతో సీక్వెల్ మీద అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నో ప్రశ్నలకు సమాధానం పార్ట్ 2లోనే చెప్పాల్సి ఉంటుంది. దీనికి టైం పట్టేలా ఉంది కాబట్టి కొరటాల వేరే హీరోతో ఇంకో సినిమా చేస్తాడనే పుకార్లు వచ్చిన నేపథ్యంలో అవేవీ నిజం కాదని తెలిసింది. ఆయన ఫోకస్ మొత్తం దేవర 2 మీదే ఉంది. ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే వార్ 2 చివరి దశలో ఉంది. హృతిక్ రోషన్ తో కలిసి చేయాల్సిన పాట షూట్ ఇటీవలే మొదలయ్యింది. ఇంకో వారం రోజుల్లో అయిపోతుంది. చిన్న ప్యాచ్ వర్క్ మినహా దాదాపు పూర్తయినట్టే. ప్రశాంత్ నీల్ డ్రాగన్ సెట్లో ఏప్రిల్ నుంచి రెగ్యులర్ గా అందుబాటులో ఉండబోతున్నాడు. ఇది అక్టోబర్ లేదా నవంబర్ లోగా పూర్తి చేయాలని టార్గెట్ గా పెట్టుకున్నారు. ఆలా చేస్తేనే 2026 సంక్రాంతి విడుదల సాధ్యమవుతుంది. ఎట్టి పరిస్థితుల్లో మిస్ కాకూడదనేది మైత్రి మూవీ మేకర్స్ లక్ష్యం. ఇవి అయిపోతే తారక్ చేతిలో కొత్త కమిట్ మెంట్స్ లేవు. సో దేవర 2కి మార్గం సుగమం అవుతుంది. ఈ సంవత్సరం చివర్లో లేదా జనవరి నుంచి షూటింగ్ కి వెళ్లిపోవచ్చు. బడ్జెట్ కూడా భారీగా పెంచబోతున్నారు. ఈసారి విలన్ సైఫ్ అలీ ఖాన్ తో పాటు బాబీ డియోల్ కూడా చేరతాడనే ప్రచారం నిజమేనని తెలిసింది.

# మా అమ్మ గురించి అలా రాయొద్దు



'మా అమ్మ గురించి అలా ఊహాజనిత వార్తలు రాయొద్దు. ప్రచారం చేయొద్దు' అని ప్రముఖ గాయని కల్పన కుమార్తె.. మీడియాకు విన్నవించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్పనను అంటిపెట్టుకునే ఉన్నట్టు ఆమె తెలిపారు. అమ్మ ఆరోగ్యం నిలకడగానే ఉంది. దీనిపై అపోహలు ప్రబలేలా మీడియా వ్యవహరించడం సరికాదు. అని ఆమె పేర్కొన్నారు. అంతేకాదు.. తన తల్లి ఆత్మహత్యా యత్నం చేయలేదని ఆమె స్పష్టం చేసింది. మా అమ్మ ఆత్మహత్య చేసుకునేందుకు పిరికి మనస్తత్వంతో లేదు. ఆమె చాలా ధ్రుఢంగా ఉన్నారు. ప్రశాంతత కోసం.. వేసుకునే నిద్రమాత్రల డోస్ కొంచెం ఎక్కువైంది. దీనిపై లేని పోని ప్రచారం చేయడం దారుణం. మా నాన్న-అమ్మ సంతోషంగానే ఉన్నారు. వారి మధ్య ఎలాంటి కలతలు లేవు. కానీ, మీడియాలో ప్రచారం అవుతున్నది వాస్తవం కాదు. ఇలాంటివాటిని ఆపేయండి అని కల్పన కుమార్తె మీడియాకు విజ్ఞప్తి చేశారు. కాగా.. కల్పన దక్షిణాదిలోనే కాకుండా.. ఖవ్వాలీ వంటి ఉత్తరాది సంగీతంలోనూ పేరు తెచ్చుకున్నారు. పంజాబీలోనూ ఆమె చేసే సంకీర్తనలకు ఆయా రాష్ట్రాల్లో మంచిపేరుంది. తాజాగా ఆమె నిద్రమాత్రలు వేసుకుని అపస్మారక స్థితికి చేరుకున్న విషయం తెలిసిందే.